తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 28 అక్టోబర్ 2026 | పేజీలు : 8





Follow :


# ఒక వార్డులో వెలుగులు మరో వార్డులో చీకట్లు!

- ○కల్వలపాలెం గ్రామపంచాయతీలో వింత పరిస్థితి ప్రజాధనం వృథా
- ○నడిమధ్యాహ్నం వేళల్లో వెలుగుతున్న వీధిదీపాలు
- ○విద్యుత్ ఆదా చేయాలంటున్న ప్రభుత్వ సూచనలకు మంగళం
- ○అధికారుల నిర్లక్ష్యంపై విమర్శల పరంపర

**మాడుగులపల్లి, అక్టోబరు 27(జనంసాక్షి):** ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి విద్యుత్ శక్తిని పొదుపుగా వాడుకోవాలని, అనవసరంగా విద్యుత్‌ను వృథా చేయవద్దని క్షేత్రస్థాయి యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నారు కానీ, మాడుగులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితులు దర్శనమిస్తున్నాయి గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఒకే గ్రామంలో వార్డుల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.

**పగటిపూట వెలుగులు పంచాయతీ నిధుల దుర్వినియోగం**

నడిమధ్యాహ్నం వేళ భానుడు భగభగ మండుతున్న సమయంలో కల్వలపాలెం గ్రామంలోని ఒక వార్డులో పగటిపూట కూడా వీధిదీపాలు వెలుగుతూ కనిపించడం వింతగా మారింది ఉదయం నుంచి సాయంత్రం వరకు అనవసరంగా లైట్లు వెలుగుతున్నా అధికారులు గానీ, పంచాయతీ సిబ్బంది గానీ ఆర్పే ప్రయత్నం చేయడం లేదు వీధిదీపాల విద్యుత్ బిల్లులను గ్రామ పంచాయతీ నిధుల నుంచే చెల్లించాల్సి ఉంటుంది ప్రజల పన్నుల డబ్బుతో నడిచే పంచాయతీ నిధులను ఇలా పగటిపూట అనవసరంగా కరెంట్ కాల్చి బిల్లుల రూపంలో తగలేస్తుండటంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





**ఒక వార్డులో వెలుగు మరొక వార్డులో చీకటి**

ఒకే గ్రామంలో ఒక వార్డులో మధ్యాహ్నం వేళ కూడా లైట్లు వెలుగుతుంటే, మరో వార్డులో మాత్రం రాత్రివేళల్లో సైతం చీకట్లు అలుముకుంటున్నాయి రాత్రి పూట వీధి దీపాలు లేక ఆ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అర్ధరాత్రి వేళ చీకటిలో సంచరించడం వల్ల విష పురుగులు, దొంగతనాల భయంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు లైట్లు లేని వార్డుల ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని పాలకవర్గం, మధ్యాహ్నం పూట కరెంట్ వృథా అవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది

**తక్షణమే స్పందించాలి**

గ్రామాభివృద్ధికి ఉపయోగపడాల్సిన ప్రజాధనం, విద్యుత్ శక్తి ఈ రకంగా దుర్వినియోగం కాకుండా సంబంధిత మండల స్థాయి అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పగటిపూట వెలుగుతున్న వీధిదీపాలను వెంటనే ఆపివేసి, లైట్లు లేని వార్డుల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే కరువు పరిస్థితులు

- ○ నీటి నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- ○ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అర్హులైన ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు.


మిగతా 3లో


# ఫిర్యాదారులకు మెరుగైన సేవలు అందించాలి

## పోలీస్ స్టేషన్ ను వార్షికతనిఖీ చేసిన ఎస్పీ శరత్చంద్ర పవర్

**కనగల్లు, అక్టోబర్ 27 (జనంసాక్షి)** కనగల్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మంగళవారం తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయుధాల వాడకం, డ్రెస్ కోడ్, రికార్డుల పరిశీలన, క్రైమ్ కేసులు, ప్రమాదాలలోరిజిస్టర్ అయిన వాహన కేసులు, , దొంగతనం, గంజాయి రవాణా కేసులలోఎఫ్ ఐ ఆర్ అయినవాటి వివరాలను అధ్యయనం చేశారు.కోర్టు ద్వారా రాజీ పడిన ఫిర్యాదు దారుల వివరాలను పోలీస్ సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న కేసుల విషయంలో త్వరగా ఇరువర్గాలను సంప్రదించి వారి మధ్య వచ్చిన




మిగతా 3లో


# జనం సాక్షి కథనానికి స్పందన

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు

**కనగల్లు, అక్టోబర్ 27 (జనంసాక్షి)** ఈనెల 24న జనం సాక్షి దినపత్రికలో వచ్చిన “వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఎప్పుడో,, అన్న కథనానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు ఐకెపిల అధికారులు స్పందించి మంగళవారం మండలంలోని ఐదు గ్రామపంచాయతీల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.



# ఖమ్మం జిల్లా ఆదాయ లక్ష్యం 59 వేల కోట్లు

## జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్పీ టక్కర్

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 27 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థను వచ్చే ఏడాది నాటికి 59 వేల కోట్లకు చేర్చే లక్ష్యంతో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్పీ టక్కర్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా అభివృద్ధి ప్రణాళిక తయారీపై సంబంధిత అధికారులతో జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్పీ టక్కర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అభివృద్ధి ప్రణాళిక తయారీ కోసం ఏర్పాటు చేసిన 11 గ్రూపులకు సంబంధించిన నోడల్ అధికారులను ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ టక్కర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి ప్రణాళికను


మిగతా 2లో




# మైకులు, సభలు కాదు.. క్షేత్రస్థాయి పోరాటమే గెలుపు మంత్రం

- ○ పాత ఓట్లు చెల్లవు.. ప్రతి ఒక్కరూ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే
- ○ కేవలం 10 రోజులే గడువు.. ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు చేయాలి
- ○ నూతన గ్రాడ్యుయేట్లే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్
- ○ ఖమ్మం కేంద్రాల్లో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లితో కలిసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటన



**ఖమ్మం, (జనంసాక్షి):** రాబోయే శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రచార ఆర్భాటాలు, మైకుల ముందు ఉపన్యాసాల వల్ల ఫలితం ఉండదని, గ్రౌండ్ లెవల్‌లో ఓటరు నమోదు ఎంత పకడ్బందీగా జరిగితేనే ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందని తేల్చి చెప్పారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్, గాంధీ చౌక్, జిల్లా కోర్టు, ఎస్‌బీఐటీ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కలిసి ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనల ప్రకారం గతంలో ఓటు ఉన్నవారికి అది చెల్లదని, ప్రతి ఒక్కరూ ఈసారి తప్పనిసరిగా సరికొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. గతంలో ఓటు ఉంది కదా అనే నిర్లక్ష్యంతో


మిగతా 2లో

# ఆర్నబ్ తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

**- విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**

**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**

ఆర్నబ్ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టీజీఎన్‌పీడీసీఎల్ భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ జీవన్ కుమార్ సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు భద్రాచలం డివిజన్‌తోపాటు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తీగలు తెగిపడటం, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటిని తాకరాదని, నీటిలో మునిగిన విద్యుత్ పరికరాల వద్దకు వెళ్లకూడదని హెచ్చరించారు. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ లైన్లపై పడిన చెట్ల కొమ్మలను స్వయంగా తొలగించేందుకు ప్రయత్నించ రాదని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు భద్రాచలం డివిజన్ పరిధి వారు 8712486025, భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధి వారు 8712485821 నంబర్లకు సమాచారం అందించాలని జీవన్ కుమార్ కోరారు. తుఫాను నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## నేడు అభయాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

**ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ ఎన్నిక**

**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**

భద్రాచలం బ్రిడ్జి రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని బుధవారం నిర్వహించనున్నారు. పాలక మండలి సభ్యులుగా డాక్టర్ జి.వి.వి. సుదర్శనరావు, మంత్రి ప్రగడ గణపతిరావు, నల్లారపు అనురాధ, పీసపాటి శ్రీరామచంద్రమూర్తి, యల్లందుల వెంకటేశ్వరరావు, మాన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆలయ ప్రధానార్చకులు శేషభట్టర్ రవి కిరణాచార్యులు కో-ఆప్టెడ్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం దేవస్థానం చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేపడుతున్నారు. నూతన పాలక మండలి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ధార్మిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించనుంది.

## మైకులు, సభలు కాదు..

# క్షేత్రస్థాయి పోరాటమే గెలుపు మంత్రం

ఎవరూ ఉండకుండా, ప్రతీ గ్రాడ్యుయేట్‌ను కలిసి మళ్లీ ఫారాలు పూర్తి చేయించే బాధ్యతను కార్యకర్తలు భుజాన వేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదుకు కేవలం పది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ప్రతీ కార్యకర్త రోజువారీ లక్ష్యాన్ని (డైలీ టార్గెట్) నిర్దేశించుకుని శ్రమించాలని ఆదేశించారు. గత ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగా డివిజన్ల వారీగా, ఇంటి నంబర్ల వారీగా అర్హులను గుర్తించి వెంటనే ఫోన్ల ద్వారా సంప్రదించాలని, ఫోన్లలో అందుబాటులోకి రానివారి ఇళ్లకు కార్యకర్తలు స్వయంగా వెళ్లి చివరి ప్రయత్నంగా నమోదు చేయించాలన్నారు. గత మూడేళ్ల కాలంలో డిగ్రీ పూర్తి చేసుకున్న నూతన అభ్యర్థుల వివరాలను సేకరించి, వారికి ఓటు హక్కు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, నివాస ప్రాంతాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉద్యమ రూపంలో నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. న్యాయవాదులను ఓటర్లుగా నమోదు చేయించడంలో లీగల్ సెల్ క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**డివిజన్ల వారీగా నేనే సమీక్షిస్తా..**

ఖమ్మం నగర పరిధిలోని అన్ని డివిజన్లలో నమోదు ప్రక్రియ ముగిసిన అనంతరం డివిజన్ సమన్వయకర్తలు, ముఖ్య బాధ్యులతో స్వయంగా ముఖాముఖి సమీక్ష నిర్వహిస్తానని పువ్వాడ హెచ్చరించారు. ఏ డివిజన్‌లో ఎంత శాతం నమోదు జరిగిందో క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు రాబోయే రోజుల్లో తానే స్వయంగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేణులంతా సమన్వయంతో కదిలి ఓటర్ల నమోదు యజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఆర్జేసీ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, షేక్ మక్బూల్, పల్లా రోజలీనా, నాగండ్ల కోటేశ్వరరావు, బిక్కసాని జస్వంత్, పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, బత్తుల మురళి, మెంతుల శ్రీశైలం, లీగల్ సెల్ ప్రతినిధులు బిచ్చాల తిరుమల్ రావు, కొత్త వెంకటేశ్వర్రావు, మేకల సుగుణ రావు, శేషు, రామ్మూర్తి, బోజెండ్ల రామ్మోహన్, పాలడుగు పాపారావు, కనకం భద్రయ్య, పాషా, షకీనా, మాటేటి కిరణ్, మోరంపూడి సాయి, సురేష్, గోపి, తౌసిఫ్, ఉస్మాన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భద్రాచలం రామయ్యకు రూ.15.30 లక్షల విరాళం

**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు కశ్యప్ రాజేష్ పటేల్ రూ.15.30 లక్షల విరాళాన్ని అందజేశారు. స్వామివారి సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించాలనే సంకల్పంతో వివిధ సేవల కోసం ఈ మొత్తాన్ని సమర్పించారు. విరాళంలో భాగంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.9 లక్షలు, శాశ్వత కల్యాణం కోసం రూ.75 వేలు, గోశాల నిర్వహణకు రూ.5.55 లక్షలు అందించారు. ఈ విరాళం ద్వారా భక్తులకు అన్నప్రసాద వితరణ, నిత్య కల్యాణోత్సవాల నిర్వహణతోపాటు గోసంరక్షణ కార్యక్రమాలకు మరింత తోడ్పాటు లభించనుంది.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం

జాజిరెడ్డిగూడెం మండల అక్టోబర్ 27 (జనంసాక్షి) : రామన్నగూడెం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ కర్నా వెంకన్న ఘనంగా ప్రారంభించారు. రూ. 10 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు ఈ సమాఖ్య భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యు లు మీనాక్షి, లతీఫ్,రవి, శారద,నాగరాజు,తనే,ప్రవంతి, అలాగే సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా ఆదాయ లక్ష్యం 59 వేల కోట్లు

## జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్పీ టక్కర్



స్థానిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, ఆర్థిక అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించాలని సూచించారు.

**ఆదాయాన్ని రూ. 59 వేల కోట్లకు పెంచాలి:**

ఖమ్మం జిల్లా స్థూల జిల్లా దేశీయోత్పత్తి గత ఏడాది సుమారు 46 వేల కోట్లుగా ఉండగా, ప్రస్తుతం 52 వేల కోట్లకు చేరిందని, వచ్చే ఏడాది 57 వేల కోట్లకు చేరుతుందని అంచనా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జిల్లా ఆర్థిక వ్యవస్థను 59 వేల కోట్లకు చేర్చే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇందుకోసం ఆదాయ వృద్ధిని వేగవంతం చేసి, అన్ని రంగాల్లో సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రస్తుతం జిల్లాలో తలసరి ఆదాయం సుమారు రూ. 3.30 లక్షలుగా ఉందని, రాష్ట్ర తలసరి ఆదాయంతో పోలిస్తే జిల్లాలో ఇంకా అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ఆదాయ వృద్ధి సుమారు 15 శాతం స్థాయిలో ఉండేలా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించాలని సూచించారు.

**వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలకు ప్రాధాన్యం:**

జిల్లాలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం వాటా తక్కువగా ఉందని ఎస్పీ టక్కర్ పేర్కొన్నారు. ప్రాథమిక రంగంపై సుమారు 64 శాతం మంది కార్మికులు ఆధారపడు తుండగా, జిల్లా స్థూల విలువ జోడింపులో ఈ రంగం వాటా సుమారు 24.2 శాతంగా ఉందని వివరించారు. ద్వితీయ రంగం వాటా సుమారు 12.9 శాతం కాగా, సేవా రంగం వాటా సుమారు 63 శాతంగా ఉన్నదన్నారు. ఎక్కువ మంది ఆధారపడుతున్న వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు తయారీ, పారిశ్రామిక, సేవా రంగాలను విస్తరించాలని సూచించారు. హోటళ్లు, రవాణా, ఇతర సేవలకు సంబంధించిన రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలని, తద్వారా ఉపాధి అవకాశాలు, ప్రజల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

**పరిశ్రమలు, పెట్టుబడులను కార్యరూపంలోకితీసుకురావాలి:**

జిల్లాలో పారిశ్రామిక రంగం వృద్ధికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. పరిశ్రమ లకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అర్హులకు అందుతున్నాయా లేదా పరిశీలించాలని, కొత్త పరిశ్రమల స్థాపన పురోగతిని నిరంతరం పర్యవేక్షించా లని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు అందించే రాయితీలు, ప్రోత్సాహకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఖమ్మం జిల్లాలో పెట్టుబడులను వీలైనంత త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు, మౌళిక సదుపాయాలు, ఇతర అంశాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కార్యాచరణ రూపొందించాలన్నారు.

**మహిళా సంఘాల ఆదాయం పెంచాలి:**

జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత ఉత్పాదకంగా తీర్చిదిద్దాలని టక్కర్ సూచించారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టే వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అవకాశాలను విస్తరించాలని తెలిపారు. మహిళా సంఘాల ఆదాయం పెరిగేలా వారికి అవసరమైన శిక్షణ, రుణాలు, మార్కెటింగ్ సదుపాయాలను అనుసంధానం చేయాలన్నారు. ఖమ్మం ఐటీ టవర్‌లో ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారు, ఇంకా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు అనే వివరాలను సేకరించాలని సూచించారు. ఐటీ టవర్-2 నిర్మాణానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని, భవిష్యత్తులో ఐటీ రంగం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తయారీ రంగం, సేవా రంగం రెండూ సమాంతరంగా అభివృద్ధి చెందేలా ప్రణాళిక రూపొందించాలని, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించి పరిశ్రమలు, ఐటీ, ఇతర సేవా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వ్యవసాయ ఆదాయాన్ని పెంచాలి:**

వ్యవసాయ రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచేందుకు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని టక్కర్ సూచించారు. సంప్రదాయ పంటలతో పాటు ఉద్యానవన పంటలు, ఆక్వాకల్చర్, పశుసంవర్ధక రంగాలను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అధిక ఆదాయం అందించే పంటల ఎంపిక, ఆధునిక సాగు పద్ధతులు, మార్కెటింగ్ సదుపాయాలపై కార్యాచరణ రూపొందించాలన్నారు.వ్యవసాయ రంగం ఆదాయాన్ని రెట్టింపు చేసి, పంటల మార్పిడి, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు, అధిక విలువ కలిగిన పంటల ప్రోత్సాహం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. పశుసంపద అభివృద్ధి, పాల ఉత్పత్తి పెంపు, మత్స్య సంపద అభివృద్ధి ద్వారా రైతులు, గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**11 గ్రూపుల ద్వారా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక:**

జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన 11 గ్రూపులు తమ పరిధిలోని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి, అందుబాటులో ఉన్న గణాంకాలు, ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధి అవకాశాల ఆధారంగా లక్ష్యాలను నిర్దేశించు కోవాలని సూచించారు. మహిళా సంఘాలు, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సేవారంగం, పట్టణాభివృద్ధి, పర్యాటకం, రవాణా, త్రాగునీరు, సాగునీరు, వ్యవసాయ అనుబంధ రంగాలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. శిశు మరణాల రేటు (ఐఎంఆర్), మాతృ మరణాల రేటు (ఎంఎంఆర్) వంటి కీలక సూచికలకు సంబంధించి అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించి, ఆరోగ్య, పోషకాహార రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలు, వాటి అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, పురోగతిని కొలిచే ప్రమాణాలు స్పష్టంగా ఉండాలని సూచించారు.

జిల్లాకలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ× జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తమ శాఖలకు సంబంధించిన వివరాలు, అభివృద్ధి అవకాశాలు, అమలు చేయాల్సిన కార్యక్రమాలతో సమగ్ర ప్రణాళిక తయారీకి సహకరించాలని సూచించారు. జిల్లా ఆర్థికాభివృద్ధి, ప్రజల ఆదాయ పెంపు, ఉపాధి కల్పన, మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ అభివృద్ధి గ్రూపుల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజలు



**హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం లో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో ప్రత్యేక పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమము నిర్వహించారు. శాశ్వత అభిషేకం, ఆకు పూజకు ములుగు లింగం బాబు ధర్మపత్ని సత్యవతి దంపతులు, కర్నాటి శ్రీనివాస్ ధర్మపత్ని పద్మావతి దంపతులు, ఎంపీ లక్ష్మణ్ రావు ధర్మపత్ని లక్ష్మి శైలజ దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబీ రెడ్డి, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:- యరగాని సతీష్ గౌడ్, ప్రార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. అర్చకులు హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని నరసయ్య. బాలబోయిన వెంకట రత్నం. కిత వెంకటేశ్వరరావు. సత్యనారాయణ. సైదులు. వీరస్వామి. వెంకన్న. మరియు ఎం లక్ష్మి. అరుణమ్మ. సత్యవతి. నాగమణి. రమాదేవి. మమత,ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే కరువు పరిస్థితులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కృష్ణా నది నుంచి తెలంగాణకు అందుబాటులో ఉన్న నీటిలో 18 టీఎంసీల నీటిని కూడా వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి ఉంటే చెరువులు నిండి, ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉండేదని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి ప్రాజెక్టును రెండుసార్లు నింపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. ప్రస్తుతం నీటి నిర్వహణలో వైఫల్యం కారణంగా రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. నాగార్జునసాగర్‌కు నీరు రాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును బలోపేతం చేసేందుకు ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులకు అవగాహన కల్పించి, అర్హులెవరూ నమోదు అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్నాబ్ తుఫాన్ హెచ్చరికలు

**- భద్రాచలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**- సమస్యలు ఉంటే 08743-232444 నంబర్‌కు ఫోన్ చేయాలి**



**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**
అర్నాబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం అందించేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించి వివరాలు తెలియజేయాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. ఇందుకోసం 08743-232444 ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ కోరారు.



## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
వీబీజీ రామ్‌జీలో ప్రతి ఇంటికి ఉచితంగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి కోరారు. జాజిరెడ్డిగూడెం గ్రామంలో వీబీజీ రామ్‌జీ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈసీ మహేష్, కార్యదర్శి అశోక్, టీపీ దీపిక, సంఘబంధం అధ్యక్షురాలు జేరుపోతుల రేణుక, బిల్ కలెక్టర్ మాగి నాగయ్య, రాంప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లవికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పల్లవిని ప్రోత్సహిస్తూ సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ తరఫున జిల్లా ఎస్పీ నరసింహ ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పల్లవికి నగదు సహాయం అందించి అభినందించారు. కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పల్లవి 17 సంవత్సరాల బాలికల క్రికెట్ జట్టుకు తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపికైంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పల్లవి ఇటీవల నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ తరఫున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పల్లవి జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని, సూర్యాపేట జిల్లాకు, శిక్షణనిచ్చిన కోచ్‌లకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ చూపే యువతను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పల్లవి కృషి, పట్టుదలకు నిదర్శనమని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**హుజూర్‌నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
పట్టణంలోని హరిజనవాడ కాలనీకి చెందిన యువకుడు ఇంటి పై నున్న మరో గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కస్తాల మధు (21) మంగళవారం మధ్యాహ్నం తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి కస్తాల యేసుపాదం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వాట్సాప్ మెసేజ్‌తో మొదలైన వివాదం..

### కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
పట్టణంలోని తొమ్మిదో వార్డు వాట్సాప్ గ్రూపులో పార్టీ మెసేజ్ విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు జింకల జై సూర్య, జోగు శ్రీనివాస్ మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో జోగు శ్రీనివాస్ కిందపడటంతో తలకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వెంటనే అతడిని ప్రైవేట్ వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఫిర్యాదారులకు మెరుగైన సేవలు అందించాలి

**పోలీస్ స్టేషన్ ను వార్షికతనిఖీ చేసిన ఎస్పీ శరత్చంద్ర పవర్**

సమస్యను త్వరితగతన పరిష్కరించాలని అట్టి కేసులను రోజుల తరబడి పెండింగ్లో ఉంచితే వారిలో మనస్పర్ధలు తలెత్తి గొడవలకు దారి తీసే అవకాశం ఉంటుందని ఎస్పీ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో గంజాయి మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునికి పోలీసులంటే భయం పోయేలా పెండ్లి పోలీసు లగా మెలగాలని తెలిపారు. ఎస్పీకి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఆయన వెంట డిఎస్పి శివరామిరెడ్డి, సిఐలు రాము, నాగరాజు, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, ఎస్సై కే రాజీవ్ రెడ్డి పోలీస్ ఇబ్బందులు ఉన్నారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**పోలీసు త్యాగాలకు గౌరవంగా ప్రతి ఒక్కరూ చట్టపరిధిలో నడుచుకోవాలి**

**జిల్లా ఎస్పీ కె.నరసింహ**

**బైక్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ పౌరులు, యువత**

**సూర్యాపేట (జనంసాక్షి):**
పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్డు చౌరస్తా నుండి పిఎస్ఆర్ సెంటర్, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు పోలీసు అమరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ అధికారులతో కలిసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో, పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, పోలీసు త్యాగాలకు గుర్తుగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మడ్ డిఎస్పీ నరసింహచారి, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, శివకుమార్, ఆర్ఐలు నారాయణ రాజు, ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐ సురేష్, ఎస్ఐలు సందీప్, సాయిరాం, మహేష్, రహీముద్దిన్, కనకరత్నం, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రటరీ కిరణ్, యువత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో యువ కళాకారులు పాల్గొనాలి: సునీల్ రెడ్డి

**ఖమ్మం, కార్పొరేషన్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
30వ జాతీయ యువజన ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో నవంబర్ 5న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని యువ కళాకారుల్లో ప్రతిభను వెలికితీసి, వారికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు అవకాశాలు కల్పించడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. 15 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో సామూహిక, వ్యక్తిగత విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సామూహిక విభాగాల్లో జానపద నృత్యం, జానపద గేయాలు, వీధి నాటకం పోటీలు ఉంటాయని తెలిపారు. జానపద నృత్యం, జానపద గేయాల పోటీల్లో ఒక్కో బృందంలో గరిష్టంగా 10 మంది పాల్గొనవచ్చని, ప్రదర్శన 5 నుంచి 8 నిమిషాల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. జానపద గేయాల పోటీలో సినిమా పాటలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రదర్శనలు ఉండాలని తెలిపారు.వ్యక్తిగత విభాగాల్లో పెయింటింగ్, కవితా రచన పోటీలు నిర్వహిస్తారు. పెయింటింగ్ పోటీలో పాల్గొనే వారు ఏ3 పరిమాణంలో పోస్టర్‌ను 90 నిమిషాల్లో రూపొందించాలనీ, పోస్టర్‌పై 20 నుంచి 30 పదాల్లో శీర్షిక రాయాలనీ, పోస్టర్ తయారీకి అవసరమైన సామగ్రిని పాల్గొనేవారే తీసుకురావాలని సూచించారు. కవితా రచన పోటీలో ఎంపిక చేసిన అంశంపై తెలుగు, ఇంగ్లీష్ లేదా హిందీ భాషల్లో 60 నిమిషాల్లో 500 పదాలకు మించకుండా కవిత రాయాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులను రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ఉత్తమ కళాకారులు 2027 జనవరి 10 నుంచి 12 వరకు ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే యువ కళాకారులు ఒక విభాగంలో మాత్రమే పాల్గొనాలని, కళాకారుల ఎంపిక విషయంలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు.

పోటీల్లో పాల్గొనదలచిన అర్హులైన యువతీ యువకులు తమ పేరు, వయస్సు, పుట్టిన తేదీ, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్, పాల్గొనే ప్రదర్శన పేరు, తదితర వివరాలతో నవంబర్ 4లోపు నమోదు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సూచించారు. వివరాలను ఈ-మెయిల్ చిరునామాకు పంపవచ్చని లేదా జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, ఇల్లందు క్రాస్ రోడ్, సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మం వద్ద సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948207271 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నవంబర్ 5న భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మంలో ప్రారంభమవుతాయని తెలిపారు. అర్హులైన యువ కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్నబ్' తుఫాన్ ముప్పు..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ రమేష్

**పినపాక, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పినపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమేష్ సూచించారు. మంగళవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుఫాన్ అక్టోబర్ 28న బాపట్ల?విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, భారీ వర్షాల సమయంలో వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెట్లకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు ప్రజలు అత్యవసర సమయంలో తాసిల్దార్ నెంబర్ +919392919735 కు సంప్రదించాలన్నారు. అధికారులకు ఇప్పటివరకు ఇచ్చిన సెలవులు మొత్తం పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నట్లుగా తెలియజేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**❑జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం అక్టోబర్ 27 (జనంసాక్షి):**
విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అశ్వాపురం?మణుగూరు జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.



**విద్య, క్రీడలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు, విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యావకాశా లతో పాటు తమ ప్రతిభను నిరూ పించుకునేందుకు అవసరమైన ప్రోత్సా హం, సదుపాయాలు కల్పించడం ముఖ్యమన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ:**
క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోటీల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా వెంటనే వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. క్రీడా పోటీలను విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్యప్రకాష్, అశ్వాపురం, మణుగూరు మండల విద్యాధికారులు (ఎంఈఓలు), సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు

## సద్వినియోగం చేసుకోవాలి

### ఏవో వెంకటేశ్వర్లు

**పినపాక, అక్టోబర్ 27(జనంసాక్షి):**
మండల రైతులు ప్రభుత్వ సబ్సిడీపై అందించే వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం పినపాక రైతు వేదికలో సర్పంచులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా యూనిట్‌గా సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని రైతులకు ఈ పథకంపై సర్పంచులు అవగాహన కల్పించాలని కోరారు. పూర్తి వివరాల కోసం స్థానిక ఏఈఓలను లేదా రైతు వేదికను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ అధ్యక్షులు, పొట్లపల్లి సర్పంచ్ సమ్మయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, బయ్యారం సర్పంచ్ చంద్రరావు, తోగూడెం సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ దొర, మండల అధ్యక్షులు శ్రీను, స్థానిక నాయకులు సతీష్ చారి, గంగిరెడ్డి వెంకటరెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ రింక్‌లో లోహిత్ 'స్వర్ణ' విన్యాసం

**○జిల్లా స్థాయి పోటీల్లో పతకాల పంట.. ఒకే పోటీలో స్వర్ణం, రజతం కైవసం**

**○రాష్ట్ర స్థాయి బరిలోకి న్యూఇరా విద్యార్థి**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
చక్రాల బూట్లతో అతడు వేసిన అడుగులు పతకాల దిశగా దూసుకెళ్లాయి.. మెరుపు వేగంతో దూసుకెళ్తూ పతకాల పంట పండించాడు స్థానిక న్యూఇరా పాఠశాల విద్యార్థి డి. లోహిత్ అభిరామ్. ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో 6వ తరగతి చదువుతున్న లోహిత్ తన అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నాడు. రింక్-1 విభాగంలో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకోగా, రింక్-2 విభాగంలో హోరాహోరీగా పోరాడి రజత పతకం సాధించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో ఈ నెలాఖరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకే కాక జిల్లాకే గర్వకారణంగా నిలిచాడు.

**చదువుతో పాటే క్రీడా నైపుణ్యం: ఐ.వి. రమణారావు**
పతకాల విజేత లోహిత్ అభిరామ్‌ను పాఠశాల ప్రాంగణం లో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి. రమణారావు మాట్లాడుతూ.. "స్కేటింగ్ అంటే కేవలం ఆట మాత్ర మే కాదు; అపారమైన ఏకాగ్రత, శరీర సమతుల్యత, మెరుపు వేగం కలగలసిన కళ. పుస్తకాల చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి" అని పేర్కొన్నారు.

**పతకాల బాటలో న్యూఇరా: డాక్టర్ పి. భూమేశ్వరరావు**
పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను విద్యారంగంతో సమానంగా క్రీడల్లోనూ ప్రోత్సహించడమే తమ విద్యాసంస్థల మూల సిద్ధాంతమన్నారు. ఈ విద్యాసంవత్సరంలో తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు కైవసం చేసుకుంటూ విజయకేతనం ఎగురవేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దిన పీఈటీలు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్ వి. రాధాకిషన్‌రావు, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు పాల్గొని లోహిత్ అభిరామ్‌కు శు భాకాంక్షలు తెలిపి, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# స్థానిక రైతులకు నీళ్లివ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలింపా?

- ○సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయాలి
- ○తుమ్మల చెరువును 25 అడుగుల మేర నింపాలి
- ○ప్రభుత్వాన్ని నిలదీసిన సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**అశ్వాపురం అక్టోబర్ 27 (జనంసాక్షి):**
సీతారామ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ముందుగా స్థానిక రైతులకు సాగునీరు అందించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొండికుంటలోని తుమ్మల చెరువును 25 అడుగుల మేర నింపి, రైతులకు రబీ సాగునీరు అందించాలని కోరారు.మంగళవారం సీపీఎం జిల్లా, అశ్వాపురం మండల కమిటీ నాయకులతో కలిసి కుమ్మరిగూడెం ఆనకట్ట, మారెళ్లపాడు లిఫ్ట్ డెలివరీ పాయింట్, తుమ్మల చెరువును సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సుమారు ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన సీతా రామ ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తికాకపోవడంపై ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులు సాధించి, నిధులు కేటాయించి, ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

**స్థానిక ప్రాజెక్టు పెండింగ్‌లో.. ఇతర ప్రాంతాలకు నీటి తరలింపా?**
సీతారామ ప్రాజెక్టు పనులు, స్థానిక రైతులకు సాగునీటి పంపిణీ పూర్తికాకముందే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించే ప్రతిపాదనలు చేపట్టడం ఏమిటని మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. పెదకమలాపురం నుంచి దమ్మపేట, అశ్వారావుపేట వైపు, వినోబానగర్ నుంచి ఏన్కూరు సమీపంలోని ఎన్ఎస్పీ కాలువకు, రాజీవ్ కాలువ ద్వారా నీటి తరలింపు, జానకీపురం నుంచి లంకాసాగర్‌కు కాలువ నిర్మాణం వంటి ప్రతిపాదనలను ప్రస్తావించారు. పాలేరుకు నీటిని తరలించే టన్నెల్ పనులు పెండింగ్‌లో ఉండగా, ఇతర ప్రాంతాలపై చూపుతున్న శ్రద్ధ స్థానిక రైతుల విషయంలో ఎందుకు లేదని నిలదీశారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా నీటి తరలింపు ప్రణాళికలు రూపొందిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని ఆరోపిస్తూ, ఈ అంశాలపై ప్రభుత్వం, సంబంధిత మంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**తుమ్మల చెరువును నింపితేనే రబీ సాగుకు అవకాశం:**
మారెళ్లపాడు లిఫ్ట్ పనులు పూర్తయిన తర్వాత తుమ్మల చెరువుకు నీరందిస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. ప్రభుత్వ హామీని నమ్మి పలువురు రైతులు పంటలు సాగు చేయలేదని తెలిపారు. చెరువును 25 అడుగుల మేర నింపితే రైతులకు రబీ పంటలు సాగు చేసుకునే అవకాశం కలుగుతుందని, పశువులు, పక్షులకు కూడా నీటి సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు.

**డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం ఎప్పుడు?**
ప్రధాన కాలువల పరిధిలోని రైతులకు సాగునీరు అందించేందుకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిర్మిస్తామని ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని విమర్శించారు. భూసేకరణ చేపట్టి, నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కిన్నెరసాని నుంచి రోళ్లపాడు, అక్కడి నుంచి బయ్యారం చెరువు మీదుగా పాలేరుకు నీటిని అనుసంధానించే ప్రతిపాదనలపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.సీతారామ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం జిల్లాలోనే ఉన్నప్పటికీ స్థానిక రైతులు సాగునీటి కోసం ఎదురుచూడాల్సి రావడం బాధాకరమని అన్నారు. పినపాక ఎమ్మెల్యే స్పందించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. తాగునీటి కోసం చేపట్టే తాత్కాలిక చర్యలను స్వాగతిస్తున్నామని, అయితే అవి శాశ్వత సాగునీటి పరిష్కారానికి ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. రైతులకు సాగునీటి హక్కులు కల్పించే వరకు సీపీఎం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, అశ్వాపురం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## ముమ్మరంగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు

**చంద్రుగొండ, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని పలు వార్డుల్లో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్తు రుక్మిణి, సారేపల్లి శేఖర్, ఇమ్రాన్, వసీం పాషా, షబ్బీర్ హుస్సేన్, కేశబోయిన నరసింహా రావు, కిరణ్ రెడ్డి, బుంగ శీను, చాపలమడుగు లక్ష్మణ్, అన్వర్ పాషా, చాపలమడుగు మనోహర్, పారుపల్లి భాస్కర్ రావు, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**చంద్రుగొండ,అక్టోబర్ 27 (జనంసాక్షి ):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని మసీద్ బజార్లో నీరు నిలుస్తుండడంతో ఈ విషయాన్ని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మంగళవారం సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నవారు . నాయకులు సర్పంచ్ ఇస్లావత్తు రుక్మిణి, సారేపల్లి శేఖర్, ఇమ్రాన్, వసీం పాషా, షబ్బీర్ హుస్సేన్, కేశ బోయిన నరసింహారావు, శెట్టిపల్లి కృష్ణయ్య,కిరణ్ రెడ్డి,బుంగ శీను, చాపల మడుగు లక్ష్మణ్ అన్వర్ పాషా, చాపలమడుగు మనోహర్, పారుపల్లి భాస్కర్ రావు, షబ్బీర్, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి నృత్య పోటీల్లో

## రెజొనెన్స్ విద్యార్థిని ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థిని వి. రేష్మిత జాతీయ స్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించింది. రాజమహేంద్రవరంలోని శ్రీ శివసాయి కూచిపూడి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నృత్యోత్సవాల్లో రేష్మిత పాల్గొంది. భరతనాట్యం జూనియర్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి, వ్యక్తిగత, గ్రూప్ విభాగాలలో జాతీయ స్థాయిలో రెండు ప్రథమ బహుమతులను కైవసం చేసుకుంది. నిర్వాహకుల నుంచి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలతో పాటు ఘన సత్కారాన్ని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి మాట్లాడుతూ.. చిరుప్రాయంలోనే జాతీయ స్థాయిలో సత్తా చాటిన వి. అశోక్‌కుమార్, సౌజన్యల కుమార్తె రేష్మితను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు లలిత కళల్లోనూ నిష్ణాతులైన గురువులతో శిక్షణ ఇప్పిస్తూ వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రేష్మిత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.






## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన పిఎంశ్రీ హెచ్ ఎస్ విద్యార్థిని

### ఇదే పాఠశాల నుండి వరుసగా రెండవసారి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని లు ఎంపిక

**పెనుబల్లి నవంబర్ 27 (జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం విఎం బంజర్ పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బండారు అక్షయ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైంది.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఖమ్మంలోజరిగిన అండర్ 14 గర్ల్స్ ఫుట్ బాల్ సెలక్షన్స్ కు ఆడి బండారు అక్షయ రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈనెల 29న మేడ్చల్ మల్కాజిగిరి గండ్ల కోయలో జరుగు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొంటుంది. ఈ సందర్భంగా అక్షయ, ఫిజికల్ డైరెక్టర్ బండి రామును, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్య నారాయణ, పాఠశాల ఇన్చార్జి భాస్కర రావు, వాసంవెంకటేశ్వరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## ఏదులాపురంలో స్కూటీ దగ్ధం

**-గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం..**
**నిందితులను శిక్షించాలి: బండి రమేష్**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 27:(జనంసాక్షి)**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో ఇంటి ముందు పార్క్ చేసిన స్కూటీని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి దగ్ధం చేశారు. ఐద్వా నాయకురాలు పోతనబోయిన నిర్మల కుమారుడు శ్రీరామ్‌కు చెందిన స్కూటీ సోమవారం రాత్రి ఈ ఘటనకు గురైంది. రాత్రి 11.30 గంటల సమయంలో వాహనం మంటల్లో కాలిపోతుండటాన్ని గమనిం చిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అప్పటికే స్కూటీ పూర్తిగా దగ్ధమైంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**బాధిత కుటుంబానికి బండి రమేష్ పరామర్శ..**
సంఘటన విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మంగళవారం నిర్మల కుటుంబాన్ని పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను గుర్తించాలని, ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు దుండిగాల నాగయ్య, ఊరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, నందిగామ కృష్ణ, దుండిగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసంగిలో వరి, మొక్కజొన్న పంటకు ప్రత్యామ్నాయనీ పై రైతులకు అవగాహన

**పెనుబల్లి నవంబర్ 27 (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం ఎడ్ల బంజర గ్రామపంచాయతీలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది ఎలినినో ప్రభావం వలన తీవ్ర వర్షాభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం, సాగునీటి కొరత, తీవ్రస్థాయిలో ఏర్పడనున్న నేపథ్యంలో వేసంగిలో రైతులు వరి,మొక్కజొన్న పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలని గౌరారం ఏఈఓ సర్మిద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజిని రాంబాబు, కార్యదర్శి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## పీ.హెచ్.సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఎర్రుపాలెం, అక్టోబర్ 27 (జనంసాక్షి) :**
ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్విని ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.దీనిలో భాగంగా జ్వరం,జలుబు, దగ్గు, తలనొప్పి, బి.పి,షుగర్ వంటి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న 79 మందికి పరీక్షలు జరిపి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి ప్రజలకు తరుణి వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ్ల రాణి,మండల కాంగ్రెస్ నాయకులు, ఆత్మ.ప్రసాద్, హెచ్ ఇ వో, భాస్కరరావు, సూపర్ వైజర్ కొండయ్య, ఏఎన్ఎం నాగమణి, నరేష్ ఆశా కార్యకర్తలు వీరమ్మ, సంధ్య,పాల్గొన్నారు.

# ఆర్నబ్ తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి




- ప్రజల భద్రతకు ప్రాధాన్యం.. శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు చర్యలు.
- మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత..

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఆర్నబ్ తుఫాను ముప్పు నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, భారీ వర్షాలు, ఈదురుగాలులు, వరదలతో ఎదురయ్యే ప్రమాదాలను నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఆదేశించారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో తుఫాను ముందస్తు చర్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు, ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులు, కాలువలు, వాగులు, మున్నేరు నది నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలోని మురుగు కాలువల్లో పూడిక, ఇతర అడ్డంకులను తొలగించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, పరిస్థితి తీవ్రతను బట్టి అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ, వార్డు అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని మున్సిపల్ యంత్రాంగం సూచించింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల వద్ద నిలబడకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలను దాటేందుకు ప్రయత్నించవద్దని విజ్ఞప్తి చేసింది. విద్యుత్ తీగలు తెగిపడిన చోట వాటిని తాకకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. అధికారిక హెచ్చరికలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ ఎం. శ్రీనివాస్, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, విద్యా, వైద్య ఆరోగ్య, ఐసీడీఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్నబ్' తుఫాన్ ముప్పు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసీల్దార్ రమేష్



**పినపాక, అక్టోబర్ 27 (జనంసాక్షి):** బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పినపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమేష్ సూచించారు. మంగళవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుఫాన్ అక్టోబర్ 28న బాపట్ల?విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, భారీ వర్షాల సమయంలో వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెట్లకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు జారీ చేసే సూచనలను పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు ప్రజలు అత్యవసర సమయంలో తాసిల్దార్ నెంబర్ +919392919735 కు సంప్రదించాలన్నారు. అధికారులకు ఇప్పటివరకు ఇచ్చిన సెలవులు మొత్తం పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నట్లుగా తెలియజేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు.. సద్వినియోగం చేసుకోవాలి: ఏవో వెంకటేశ్వర్లు

**పినపాక, అక్టోబర్ 27(జనంసాక్షి):** మండల రైతులు ప్రభుత్వ సబ్సిడీపై అందించే వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం పినపాక రైతు వేదికలో సర్పంచులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా యూనిట్‌గా సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని రైతులకు ఈ పథకంపై సర్పంచులు అవగాహన కల్పించాలని కోరారు. పూర్తి వివరాల కోసం స్థానిక ఏఈఓలను లేదా రైతు వేదికను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ అధ్యక్షులు, పొట్లపల్లి సర్పంచ్ సమ్మయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, బయ్యారం సర్పంచ్ చందర్రావు, తోగూడెం సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గోగ్గల రామకృష్ణ దొర, మండల అధ్యక్షులు శ్రీను, స్థానిక నాయకులు సతీష్ చారి, గంగిరెడ్డి వెంకటరెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం అక్టోబర్ 27 (జనంసాక్షి):** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అశ్వాపురం?మణుగూరు జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.



**విద్య, క్రీడలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు, విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యావకాశా లతో పాటు తమ ప్రతిభను నిరూ పించుకునేందుకు అవసరమైన ప్రోత్సా హం, సదుపాయాలు కల్పించడం ముఖ్యమన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ:**

క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోటీల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా వెంటనే వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. క్రీడా పోటీలను విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్యప్రకాష్, అశ్వాపురం, మణుగూరు మండల విద్యాధికారులు (ఎంఈఓలు), సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని తాసిల్దార్ కు వినతి



**ఎర్రుపాలెం,అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని తాసిల్దార్, సునీత ఎలిజిబెత్ కు ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వానికి ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్, కార్యాలయానికి, స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు స్పందించి ప్రెస్ క్లబ్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని ఎర్రుపాలెం వర్కింగ్ జర్నలిస్టులు కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్,రవికుమార్,గౌరవ అధ్యక్షులు యర్రమల శ్రీనివాస్ రెడ్డి, గౌరవ సలహాదారులు యనమందల.విష్ణువర్ధన్ రావు,ముఖ్య సలహాదారుడు గంధం.శ్రీనివాసరావు అంగిరేకుల. రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తోట.సాంబశివరావు,ప్రధాన కార్యదర్శి కోనా.రమేష్ కార్యదర్శి ఉయ్యూరు.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ నాగిరెడ్డి.రరమేష్, పాధ్యక్షులు కుక్కల మురళి, పసుపులేటి.మహేష్, కోశాధికారి కాపర్తి సతీష్, కార్యవర్గ సభ్యులు ఆకుల.రవి బొబ్బిళ్ళ పాటే.క్రిస్టఫర్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుకు కాంగ్రెస్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు

**అశ్వాపురం, అక్టోబర్ 27 (జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఒకటి, మొండికుంటలోని యూనియన్ బ్యాంకు పక్కన గణేష్ స్టూడియోలో మరొకటి ఏర్పాటు చేశారు.మొండికుంటలోని హెల్ప్ డెస్క్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన పట్టభద్రులు నవంబర్ 1వ తేదీలోగా ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కాకా రాములు, సర్పంచ్ మచ్చా నరసింహారావు, బారాజు సంపత్, తూము రాఘవులు, సామకూరీ వెంకన్న ,ఏఎంసీ డైరెక్టర్ తెల్లం వీరభద్రం, నిర్వాకుడు సింగం శ్రీధర్, ఉసానిల్, రమేష్, గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఓటుకు 'హైటెక్' వేట

○లిస్టు పట్టి.. ఫోన్ కొట్టి.. గడప తట్టి
○డివిజన్‌లో జోరుగా ఓటరు నమోదు కార్యాచరణ
○432 మంది పాత ఓటర్ల జల్లెడ..
○క్షణాల్లో ఆన్‌లైన్ దరఖాస్తులు
○మాజీ మంత్రి పువ్వాడ సూచనలతో వైఎస్సార్ నగర్‌లో ప్రత్యేక డ్రైవ్
○నవంబర్ 6 వరకు తగ్గేదేలేదు : భూక్యా అశోక్



**ఖమ్మం, (జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల సమరానికి ఓట్ల వేట మొదలైంది. సాధారణంగా ఓటరు నమోదు అంటే దం ఖాస్తులు నింపి ఆఫీసుల చుట్టూ తిరగాలి. కానీ ఇక్కడ సీన్ రివర్స్. అర్హత ఉన్న ఓటరు ఎక్కడున్నా సరే వెతికి పట్టుకుంటున్నారు. ఫోన్ కొడుతున్నారు.. మాట్లాడి ఒప్పిస్తున్నారు.. కుదరక పోతే నేరుగా ఇంటి గడప తొక్కుతున్నారు. అక్కడికక్కడే కాగితాలు లాగి, మొబైల్‌లోనే ఆన్‌లైన్ చేసి, రసీదు చేతిలో పెడుతున్నారు... శాసన మండలి ఎన్నికల వేళ ఖమ్మం 8వ డివిజన్ వేదికగా సాగుతున్న ఈ 'హైటెక్' ఓటరు నమోదు కార్యక్రమం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారింది... మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో వైఎస్సార్ నగర్‌లో భూక్యా అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రం మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరుకుని పూర్తిస్థాయి స్పీడందుకుంది.

**432 మందిపై స్పెషల్ ఫోకస్**

గోపాలపురం, బాలపేట, ఎల్బీనగర్ ప్రాంతాల్లో గత ఓటరు జాబితా పట్టుకుని నిర్వాహకులు రంగంలోకి దిగారు. పాత లిస్టులోని 432 మందికి ఒక్కొక్కరికీ పర్సనల్‌గా ఫోన్ చేసి ఆరా తీశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్రాస్ చెక్ చేసి నమోదు చేసుకున్నారు. ఇంకా చేసుకోని వారి వద్ద నుంచి అవసరమైన ధ్రువపత్రాలు సేకరించి అక్కడికక్కడే ఆన్‌లైన్ చేశారు. ఫోన్ కలవని వారి వివరాలను ప్రత్యేకంగా రాసుకుని, అందుబాటులో ఉన్న వారి ఇళ్లకు స్థానిక యువతను పంపి దరఖాస్తులు తెప్పించుకున్నారు. నిన్నటి నుంచి ఫోన్ల ద్వారా, కేంద్రానికి నేరుగా వచ్చిన దరఖాస్తులన్నింటినీ వెంటవెంటనే ఆన్‌లైన్ చేసి దరఖాస్తుదారులకు అక్నాలెడ్జ్‌మెంట్ రసీదులు పంపించారు.

**నవంబర్ 6 వరకు విశ్రమించం.. భూక్య అశోక్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు వజ్రాయుధం. ఏ ఒక్క అర్హుడూ జాబితాలో మిస్ కాకూడదన్నదే మా లక్ష్యం. నవంబర్ 6 తుది గడువు వరకు వైఎస్సార్ నగర్ కేంద్రంగా ఈ డ్రైవ్ ఆగదు అని భూక్యా అశోక్ స్పష్టం చేశారు.

## తుఫాన్ నేపథ్యంలో సారపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

○ లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దు.. చేపల వేటకు దూరంగా ఉండాలి..
○ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్..



**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తుఫాన్ ప్రభావం నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని సూచించారు. తుఫాన్ నేపథ్యంలో గ్రామంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని, ప్రాణ, పశు నష్టం జరగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దని, మత్స్యకారులు సహా ఎవరూ చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. పాడుబడిన ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాలను గుర్తించి, వాటిలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.ప్రజలందరూ పంచాయతీ సిబ్బంది, అధికారులకు సహకరించి తుఫాన్ ముప్పు నుంచి తమను తాము కాపాడుకోవాలని సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ కోరారు.



## పాఠశాల పరిశుభ్రత, బాలికల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**
పాఠశాలలో పరిశుభ్రతను పాటిస్తూ, విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సమయానికి వేడివేడి ఆహారం అందించాలని భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సూచించారు. మంగళవారం భద్రాచలంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్‌తో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, కాపలాదారు 24 గంటలూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్, వార్డెన్ లీలను ఆదేశించారు. విద్యార్థినులు చదువుపై ఏకాగ్రతతో దృష్టి సారించి మంచి మార్కులు సాధించాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సబ్‌కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ లీల, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో త్రివేణి విద్యార్థినికి స్వర్ణ పతకం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థిని భీమాల రుతిక స్వర్ణ పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన రుతిక, అక్టోబర్ 11న కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ మీట్?2026లో ట్రయాథ్లాన్-బి విభాగంలో ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ రుతికను ప్రత్యేకంగా అభినందిస్తూ,క్రీడల పట్ల పట్టుదల, కృషితో రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమని, జాతీయస్థాయి పోటీల్లోనూ ఇదే ప్రతిభను కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్,రుతిక విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.

## పట్టభద్రులంతా ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు



**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. ఓటరు నమోదులో నిర్లక్ష్యం చేయకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడి పట్టభద్రులతో మాట్లాడి ఓటరు నమోదు ప్రక్రియ వివరాలను తెలుసుకున్నారు. 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ పట్టా పొందిన అర్హులైన పట్టభద్రులంతా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక అభివృద్ధికి డ్రైనేజీ పనులు

○ ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో
రూ.1.15 కోట్ల అంచనా వ్యయం
○ నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన సెంటర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులు గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్ణయం మేరకు కొనసాగుతున్నాయని ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఐటీసీ సామాజిక బాధ్యత నిధులతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**- 35 అడుగుల పరిధిలో నిర్మాణ పనులు.**

సారపాక ప్రధాన సెంటర్‌లో రహదారి మధ్యభాగం నుంచి డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించి మొత్తం 34 అడుగుల పరిధిని పరిగణనలోకి తీసుకుని, సెంట్రింగ్ కోసం అదనంగా ఒక అడుగుతో కలిపి 35 అడుగుల మేర పనులు చేపడుతున్నట్లు వివరించారు. మొదటి విడతలో సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నుంచి సారపాక ప్రధాన సెంటర్ వరకు ఒకవైపు డ్రైనేజీ నిర్మాణానికి ఐటీసీ యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.

**- సర్పంచ్ పట్టుదలతో అభివృద్ధి పనులు.**

సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ పట్టుదల, గ్రామ పంచాయతీ పాలకవర్గం కృషి, పలువురు రాజకీయ నాయకుల సహకారంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

**- నాణ్యతలో రాజీ పడకుండా పర్యవేక్షణ.**

డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతా లోపాలు తలెత్తకుండా ఐటీసీ ఇంజినీర్లు పనులను పరిశీలిస్తున్నారని, పంచాయతీ పాలకవర్గం సైతం ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని ఉపసర్పంచ్, కార్యదర్శి వెల్లడించారు. ఎక్కడైనా నాణ్యతా లోపాలు గుర్తిస్తే ఐటీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు.

**- రూ.1.15 కోట్ల అంచనా వ్యయం.**

సారపాక ప్రధాన సెంటర్‌లో ఒకవైపు డ్రైనేజీ నిర్మాణానికి సుమారు రూ. 1.15 కోట్ల అంచనా వ్యయం అవసరమని



తెలిపారు. అంచనా వ్యయం పెరిగినా నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ఐటీసీ యాజమాన్యానిదేనని పేర్కొన్నారు. పంచాయతీ పాలకవర్గం ఎవరిపట్లా పక్షపాతం చూపకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు.

# పి.డి.ఎస్.యు నుండి వెంకటేష్‌ను ఎప్పుడో బహిష్కరించాం

●రెండు నెలల క్రితమే చర్యలు తీసుకున్నాం ●సంఘం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినందుకే తొలగింపు

●పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ వెల్లడి

**ఖమ్మం, (జనంసాక్షి):** వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాల కోసం సంఘం పేరును దుర్వినియోగం చేస్తూ, సంస్థాగత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వెంక టేష్ ను రెండు నెలల క్రితమే పి.డి.ఎస్. యు నుండి శాశ్వతంగా బహిష్క రించామని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాం పాటి పృథ్వీ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పా రపు లక్ష్మణ్ స్పష్టం చేశారు. మంగళవారం ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంకటేష్ తన సొంత పనులు చూసుకుంటూ, పి.డి.ఎస్.యు ముసుగులో విచ్చలవిడిగా ఆర్థిక వసూళ్లకు, అరాచకా లకు పాల్పడినట్లు ఆధారాలు లభించడం తోనే సంఘం క్రమ శిక్షణను కాపాడేందుకు అతనిని బాధ్యతల నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే బహిష్కరణకు గురై రెండు నెలలు గడుస్తున్నా, ఈరోజు మీడి యాతో మాట్లాడుతూ మాస్ లైన్ పి.డి.ఎస్.యు నుండి ఎన్.డి పి.డి.ఎస్.యు లోకి చేరుతున్నట్లు ప్రకటించు కోవడం పచ్చి అవకాశవాదమని, తీవ్ర అనైతిక చర్య అని మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వెంకటేష్ వ్యవహరిస్తున్నా రని, అటువంటి వ్యక్తి ప్రకటనలను ప్రజలు, విద్యార్థులు ఎవరూ విశ్వసించవద్దని వారు స్పష్టం చేశారు.



# రైతు మహాసభలను జయప్రదం చేయాలి

○ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్‌రావు

○మధిరలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ర్యాలీ

**మధిర, అక్టోబర్ 27 (జనంసాక్షి):** అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మధిర పట్టణంలో రైతు సంఘం నాయకులు ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ నుంచి వైఎస్సార్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో రైతులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, అప్పుల భారంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేసేందుకు నిధులు లేవంటున్న ప్రభుత్వాలు, బహుళజాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పించడం అన్యాయమన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేశారు. రైతు అనుకూల, పేద ప్రజల అనుకూల విధానాల సాధనకు ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొంటూ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, శీలం పకీరమ్మ, మడుపల్లి గోపాల్‌రావు, కార్మిక సంఘం నాయకులు శీలం నరసింహారావు, పిట్టల రవి, చింతల్చెరు కోటేశ్వరరావు, వాసిరెడ్డి వరప్రసాద్, గుడ్డూరి ఉమా, దొండపాటి నాగేశ్వరరావు, దివ్వెల వీరయ్య, మందడపు ఉపేంద్రరావు, కిలారి సురేష్, పడకండి మురళి, మద్దాల ప్రభాకర్, దేశబోయిన ఉపేందర్ తదితర రైతు, కార్మిక సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# పాడి రైతులు, పశుపోషకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

నీటి తొట్లు, పశుగ్రాస పెంపకం, పశువుల షెడ్ల నిర్మాణానికి అవకాశం

పశువులకు బీమా సౌకర్యం

మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు వెల్లడి

**కామేపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి, పశుగ్రాస కొరతను ఎదుర్కొనేందు కు పాడి రైతులు, మేకలు,గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగులు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వి బి జి రామ్ పథకం ద్వారా గ్రామాల్లో పశువులకు నీటి తొట్ల నిర్మాణం, పశు గ్రాస పెంపకం, పశువుల షెడ్ల నిర్మాణం వంటి పనులకు నిబంధనల మేరకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవడం ద్వారా వేసవిలో పశువులకు నీరు, పశుగ్రాసం కొరతను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా,నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ ఎల్ ఎం) కింద పశువుల బీమా పథకం పై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సంబంధిత పథకం నిబంధనలు, అర్హతలకు లోబడి ఆవులకు 30 వేల రూపాయలు గేదెలకు 40 వేల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని రూ.133, 177 ల ప్రీమియంతో పొందవచ్చని తెలిపారు. బీమా ప్రీమియం,బీమా మొత్తం,అర్హతలు సంబంధిత పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు. మండలం లోని పాడి రైతులు, పశుపోషకులు, మేకలు,గొర్రెల పెంపకందారులు ఈ అవకాశాలపై తమ గ్రామంలోని సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని డాక్టర్ నాగులు కోరారు. గ్రామ ప్రజాప్రతినిధులు కూడా ఈ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి, అర్హులైన రైతులు వాటిని సద్వినియోగం చేసుకునేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






## నూతన ఎస్సై రఘును కలిసిన వర్తక సంఘం నాయకులు

**పినపాక, అక్టోబర్ 27(జనంసాక్షి):** మండలంలోని ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రఘును పినపాక మండలం బయ్యారం క్రాస్‌రోడ్ వర్తక సంఘం అధ్యక్షుడు గుండు సురేష్, భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రఘుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు వ్యాపారుల తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. వ్యాపార ప్రాంతాల్లో ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# ఉప్పుసాక గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

○ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి..

○ పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి..

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ చందన, భద్రాచలం ఏటీడీఓ రాధ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించి, పాఠశాల నిర్వహణ, బోధన పద్ధతులు, వసతి గృహంలోని సౌకర్యాలపై ఆరా తీశారు. తొలుత ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల టైమ్‌టేబుల్, ఉపాధ్యాయుల డైరీలు, కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు నిరంతరం మెరుగైన శిక్షణ కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు బి. పిచ్చయ్యను పాఠశాలకు సంబంధించిన పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండటాన్ని గమనించి వార్డెన్‌ను అభినందించారు. పాఠశాల, వసతి గృహాల్లో పరిశుభ్రతను పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ తనిఖీలో ప్రధానోపాధ్యాయుడు బి. పిచ్చయ్య, సీనియర్ ఉపాధ్యాయులు బి. భీమా, బి. ప్రసాదరావు, రాజేష్, జి. భద్రు, జి. రాములు, టీ. విజయ, బి. విజయ, వార్డెన్ బి. రాములు తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సారపాక సుందరయ్య నగర్‌లో పోలీసుల మెరుపు తనిఖీలు

○ ధ్రువపత్రాలు లేని 43 వాహనాల గుర్తింపు ○ గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాక సుందరయ్య నగర్‌లో సోమవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 43 ద్విచక్ర వాహనాలు, ఆటోలను గుర్తించారు.

**అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**

ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



**గంజాయికి యువత దూరంగా ఉండాలి**

ఈ సందర్భంగా డీఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వినియోగం, అక్రమ రవాణా వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను అరికట్టగలమని పేర్కొన్నారు.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**

ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని డీఎస్పీ సూచించారు. వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్వంచ సీఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిపి సుమారు 50 మంది పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తత అవసరం

○ఆరుతడి పంటల సాగుతోనే మేలు ○నీరు, విద్యుత్ వృథా చేస్తే చర్యలు తప్పవు

○వందనం గ్రామసభలో సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు

**చింతకాని, (జనంసాక్షి):**





వాతావరణ మార్పులు, సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. మండల పరిధిలోని వందనం గ్రామంలో సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అయినాల శ్రీనివాస్ అధ్యక్షతన రైతులకు, గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీవో పర్వీన్ కైసర్, ఏఈవో ఆయేషా, జీపీఓ విష్ణునారాయణ, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి, మొక్కజొన్న వంటి పంటలకు బదులుగా వేరుశనగ, పెసర, జొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తాగునీటిని వృథా చేస్తే జరిమానా: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని తహసీల్దార్ కరుణశ్రీ పేర్కొన్నారు. ఇళ్ల వద్ద కొళాయిలకు సరైన కవాటాలు (క్యాపులు) ఏర్పాటు చేయకుండా నీటిని వృథా చేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో విద్యుత్‌ను కూడా ఆచితూచి పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ అమర్లపుడి శ్రీను, గ్రామస్తులు పొన్నం చిన్న శంకర్రావు, ఎస్.కె. మోయిన్, మిట్టపల్లి కొండలరావు, ఎస్.కె. మున్నా, వార్డు సభ్యులు లకావత్ సత్యనారాయణ, ఆవుల హరీష్, పొన్నం రాణి, ఆవుల నాగమణి, ఆవుల చిన్న సైదులు, కంసాని శంకర్రావు, వేములపల్లి సూర్యం, వేములపల్లి హరీష్, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవ చేస్తున్న ఈఎల్ వి భాస్కర్ పై విషప్రచారం తగదు

✧ బీసీ బిడ్డ కాబట్టి చిన్న చూపా ✧ బండమీది కిరణ్ కుమార్

**చౌటుప్పల్ అక్టోబర్ 27( జనంసాక్షి)**

విద్య.. వైద్యం.. ఉపాధి కల్పన లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు రకాల సేవలు చేస్తున్న ఈ ఎల్ వి భాస్కర్ పై విష ప్రచారం తగదని ఈ ఎల్ వి ఫౌండేషన్ ప్రతినిధి బండమీది కిరణ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ఈఎల్ వి ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండమీది కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా రాచకొండ చరిత్రను తెలపడం లక్ష్యంగా దసరా ఉత్సవాల వేడుకలు నిర్వహించారన్నారు. కానీ, కొంతమంది పనిగట్టుకొని విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. పక్షవాతానికి గురైన 142మందిని సొంత ఖర్చులతో బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడ ఉచితంగా వైద్య పరీక్షలు చేయించి తిరిగి తమ గ్రామాలకు పంపిస్తున్నామని, ఇప్పటివరకు 52మంది పక్షవాతం నుంచి పూర్తిగా కోలుకున్నారన్నారు. సంస్థాన్ నారాయణపురం మోడల్ స్కూల్ కు, గట్టుప్పల్ లోని పాఠశాలకు రూ.60లక్షల విలువైన రెండు బస్సులను అందజేశారన్నారు. అల్లందేవిచెరువు గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో పాఠశాల నిర్మించారన్నారు. అదేవిధంగా విద్య, కోసం ఉపాధి కోసం యువతకు లాప్ టాప్ లు అందజేయడంతో పాటు పలువురి ఉపాధి కోసం ఆర్థికసాయం చేశారన్నారు. చేస్తున్న సేవలను స్వాగతించకుండా, చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బిడ్డ కాబట్టే చిన్నచూపు చూస్తున్నారా అని ప్రశ్నించారు. శివన్న గూడెం రిజర్వాయర్ త్వరగా పూర్తిచేయాలని, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ఎల్ వి భాస్కర్ ముందుకు వెళ్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో గుండె మహేష్, ఎలిజాల శ్రీను, పట్నం బాలకృష్ణ, ఓర్సు విజయ్, గంజి సురేష్, పందుల రవితేజ, రాసమల్ల ముత్యాలు, కంచర్ల ప్రేమ్ దాస్, శికిలమెట్ల హేమేందర్, వనం వీరస్వామి, మంచాల ప్రశాంత్, గంధమల్ల మురళి, వట్టికోట వంశీ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ల కిట్లు పంపిణీ



**కల్లూరు అక్టోబర్ 27(జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి ఆవరణలో గల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం పల్లె దవాఖానలో నిర్వహిస్తున్న కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్ కిట్లను పంపిణీ చేశారు. డాక్టర్ పెద్దినేని జోత్స్న, డాక్టర్ పెద్దినేని శ్రీకాంత్ మెటర్నిటీ అండ్ ఫెర్టిలిటీ హాస్పిటల్‌ను నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకుని, వారి సహకారంతో 15 మంది టీబీ రోగులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ నవ్య కాంత్ వ్యాధిగ్రస్తులకు కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు టీబీ వ్యాధిగ్రస్తులకు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగిస్తూ, వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ పోషకాహారం ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి నయం కావడానికి వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. టీబీ రోగులకు పోషకాహార కిట్లను అందించేందుకు సహకరించిన వైద్యులు పెద్దినేని జోత్స్న, పెద్దినేని శ్రీకాంత్ మెటర్నిటీ అండ్ ఫెర్టిలిటీ హాస్పిటల్ నెహ్రూ నగర్ ఖమ్మం యాజమాన్యానికి కల్లూరు వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ కృతజ్ఞతలు తెలిపారు. కల్లూరు మండలంలో దాతలు ఎవరైనా ఉంటే నిక్షయ్ మిత్రాగా ముందుకు వచ్చి వ్యాధి గ్రస్తులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తద్వారా టీబీ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ నాగేశ్వరరావు, టీవీ సూపర్వైజర్ వై. సురేష్, పీ. హెచ్. ఎన్, స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ అనూష , ఇతర ఆరోగ్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతతోనే బలమైన ఉద్యమాలు

○ పీడీఎస్యూ మాతృసంస్థలో 80 మంది చేరిక




**ఖమ్మం, అక్టోబరు 27 (జనంసాక్షి):**

విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతతోనే పాలకుల విద్యార్థి, ప్రజావ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలు నిర్మించగలమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని లెనిన్‌నగర్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పీడీఎస్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేరికల సభ నిర్వహించారు. ఇటీవల మాస్‌లైన్ పీడీఎస్యూకు రాజీనామా చేసిన నాయకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో సుమారు 80 మంది కార్యకర్తలు, నాయకులు తిరిగి మాతృసంస్థ పీడీఎస్యూలో చేరారు. వారికి రాష్ట్ర నాయకులు ఎర్ర కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాల్లో వచ్చిన చీలికలు ఉద్యమాలను స్తబ్ధతకు గురిచేస్తున్న సమయంలో ఈ చేరికలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. దేశవ్యాప్తంగా భావసారూప్యత కలిగిన సంఘాలను ఏకం చేసేందుకు పీడీఎస్యూ కృషి చేస్తోందని తెలిపారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం-2020 వల్ల పేదలకు ఉన్నత విద్య దూరమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల జీవనం దుర్భరంగా మారిందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగ సమస్యలను విస్మరిస్తోందని విమర్శించారు. సుమారు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలు విడుదల చేయకుండా నాలుగో నగరం, మూసీ సుందరీకరణ వంటి ప్రాజెక్టులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగంలోని బోధన, బోధనేతర ఖాళీలను భర్తీ చేయకుండా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూలో చేరిన వెంకటేష్ వంగూరి, వినయ్, సాదిక్ పాషా, యశ్వంత్, శశి కిరణ్, శిలర్ పాషా, హరిచంద్ర ప్రసాద్, నవీన్, అన్వేష్, కార్తీక్, నిఖిల్, వేల్పుల వెంకటేష్, విష్ణు, అశోక్ మహేష్, ఈశ్వర్, ఆసిఫ్, ప్రణవ్, సమీనా, నాజీరాలతో పాటు సంఘం జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి మస్తాన్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, శ్రీకాంత్, సాగర్,రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్యాల శివారులో ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ!

○ వరుస దొంగతనాలతో రైతుల్లో ఆందోళన..

○ దొంగల ఆగడాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు?

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 27(జనంసాక్షి) :**



పి.ఏ.పల్లి మండలంలో రైతులకు వ్యవసాయ పనుల్లో ఉపయోగపడే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. దుగ్యాల గ్రామ శివారులోని గోర్ల లింగయ్య కు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు సమాచారం. వరుస దొంగతనాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్‌ను అపహరించడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పాటు రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికే వ్యవసాయ పనులతో బిజీగా ఉన్న రైతులకు ఇలాంటి ఘటనలు మరింత భారంగా మారుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పోలీసులు,విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని, రాత్రివేళల్లో నిఘా పెంచి దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.రైతులకు నష్టం కలిగిస్తున్న దొంగలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మహిళా సంఘం భవనానికి భూమిపూజ

స్థలదాతలు సోడే ఖుసిందా, తోలయ్యను అభినందించిన ఎంపీడీవో జమలారెడ్డి

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎంపీడీవో జమలారెడ్డి భూమిపూజ చేశారు. వి-బిజీ-రామ్-జి నిధుల ద్వారా రూ.10 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల భవన నిర్మాణానికి స్థలం అందించిన సోడే ఖుసిందా, తోలయ్యలను ఈ సందర్భంగా ఎంపీడీవో అభినందించారు. భవన నిర్మాణం పూర్తయితే మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు పొదుపులు, రుణాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధిం చిన కార్యక్రమాలను సులభంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి గ్రామంలో సోడే ఉమాదేవికి సంబంధించిన ఫార్మ్ ఫండ్ పథకాన్ని తనిఖీ చేసి, దాని అమలు తీరును పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సోంపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్నబ్ తుఫాను నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలి
- అధికారుల సెలవులు రద్దు, హెడ్‌క్వార్టర్ వదిలి వెళ్లరాదు
- విద్యుత్ స్తంభాలు, పాత గోడలు, భారీ వృక్షాలకు దూరంగా ఉండాలి
- అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 27(జనంసాక్షి)**
అర్నబ్ తుఫాను నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితులకు అనుగుణంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక వాతావరణ పరిస్థితులను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలలకు, సంబంధిత శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు (సీడీపీఓలు) అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్ ఆదేశించారు.తుఫాను నేపథ్యంలో జిల్లా అధికారులు, ఇతర సిబ్బందికి మంజూరు చేసిన సెలవులను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ విధులకు హాజరై, తమ హెడ్‌క్వార్టర్లలోనే అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని ఆదేశించారు. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

**విద్యుత్ అంతరాయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి:**
భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగే అవకాశం ఉందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించి, సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలు విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో భారీ వృక్షాలు, చెట్లుకూలిపోయే ప్రమాదం ఉందని, ప్రజలు చెట్ల కింద నిలబడరాదని కలెక్టర్ సూచించారు. పాతబడిన గోడలు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకూడదని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సూచించిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## వరికొయ్యలను కాల్చొద్దు : కేవీకే శాస్త్రవేత్త

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
వరిపొలాల్లో వరికొయ్యలను (గడ్డిని) రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త శ్రీ ఆదర్శ్ సూచించారు. ?బొల్లంపల్లి గ్రామంలో మంగళవారం 'కేత్ బచావో' అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ?వరికొయ్యలను తగలబెట్టడం వల్ల నేలలో ఉండే రసాయన, భౌతిక, జీవ లక్షణాలు దెబ్బతింటాయని, మిత్ర పురుగులు నశించి నేలసారం క్షీణిస్తుందని ఆయన హెచ్చరించారు.?వచ్చే సీజన్‌కు సంబంధించి రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పెండోట గణేష్, సర్పంచ్ అంకిరెడ్డి వీరాంజనేయులు, కార్యదర్శి వరలక్ష్మి, ఏఈఓ సత్యం, చిరంజీవి, చంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.

## 73వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మహిళ సీనియర్స్ సూర్యాపేట జిల్లా జట్టు ఎంపిక..



**కోదాడ,(జనం సాక్షి):**
ఈనెల 28 నుండి 30 వరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో జరగనున్న 73వ సీనియర్ మహిళ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా జట్టుఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ,శ్రీజ, (కెప్టెన్ ), త్రివేణి, దివ్య, దీప్తి, అమూల్య, సంధ్య, అంజలి, సోని, సుష్మ, మౌనిక, హర్షిత, వర్షిణి, హర్షిత, తేజ, స్టాండ్ బై లు గా :ప్రసన్న, కావ్య .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు, రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, మాతంగి సైదులు, దశరథ, రూబీన్, అర్జున్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు .క్రీడాకారులకు క్రీడా దుస్తులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరావు అందజేశారు.




## పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్

**హుజూర్ నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మైనారిటీ తీరని బాల బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను నివారించడానికి 2012 వ సంవత్సరంలో పోక్సో చట్టం రూపొందించబడి అమలులోనికి వచ్చినదనీ ఆ చట్టం ద్వారా కఠిన శిక్షలు విధించబడతాయని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. మంగళవారం స్థానిక విజయ విద్యా మందిరం ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ చట్టం ద్వారా ఎవరు ఫిర్యాదు చేసినా వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అందువల్ల బాధితులు నిర్భయంగా తమకు జరిగిన అన్యాయాన్ని ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

మైనారిటీ తీరని బాలబాలికల సమ్మతితో ఏదైనా చట్ట వ్యతిరేకమైన పని చేసినట్లయితే ఆ సమ్మతి చట్ట ప్రకారం పరిగణించబడదనీ సమ్మతితో చేసినప్పటికీ ఆ చర్య శిక్షార్హమేనని ఆమె వివరించారు. బాలికల శారీరక అవయవాలను ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకరంగా అసభ్యకరంగా తాకినట్లయితే ఈ చట్టం ప్రకారం కఠిన శిక్షకు అర్హులవుతారని ఆమె హెచ్చరించారు. బాల బాలికలకు ఏదైనా ఇబ్బంది కలిగినట్లయితే తాము అత్యంత ఘాఢంగా విశ్వసించిన వ్యక్తులకు అట్టి విషయాన్ని తెలియపరచి వారి ద్వారా చట్టం దృష్టికి తీసుకురావాలని న్యాయమూర్తి ఆయేషా సరీన్ పిలుపునిచ్చారు. అత్యవసర సమయాలలో బాల బాలికలు 1098, 112 లాంటి అత్యవసర సర్వీస్ నెంబర్లకు ఫోన్ చేసి వారికి కలిగిన ఇబ్బందిని నిర్భయంగా తెలియపరచవచ్చునని అలాగే అత్యవసర న్యాయ సహాయం కొరకు 1500 నంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని న్యాయమూర్తి వివరించారు. బాల బాలికలకు ఇరువురికి ఈ పోక్సో చట్టం వర్తిస్తుందనీ ఈ చట్టం ద్వారా ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు అమలులో ఉన్నందున బాల బాలికలు నేర ప్రవృత్తిని ఎంచుకోవద్దని చట్ట ప్రకారం సన్మార్గంలో మెసలుకోవాలని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా హై స్కూల్ యాజమాన్యం న్యాయమూర్తిని శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, చనగాని మహేష్, ఆసోజు రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, కరస్పాండెంట్ సుందరి, న్యాయ సేవ అధికార సమస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ, పోలీస్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**మాడుగులపల్లి, అక్టోబర్ 27 ( జనంసాక్షి):**
మండల పరిధిలోని కొత్తగూడెం – మాడుగులపల్లి మధ్యలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామానికి చెందిన కుంభ వెంకటేశ్వర్లు, ఆయన భార్య కోటేశ్వరి (42) హైదరాబాద్ నుంచి తమ ఆటోలో స్వగ్రామానికి బయలుదేరారు కొత్తగూడెం గ్రామ శివారులోని విడిది హోటల్ సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన కారు ఆటోను బలంగా ఢీకొట్టింది కారును హైదరాబాద్‌కు చెందిన హర్షవర్ధన్ నడుపుతున్నట్లు తెలిపారు ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న కోటేశ్వరికి తల, పక్కటెముకలపై తీవ్ర గాయాలయ్యాయి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది మృతురాలికి ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం భర్త కుంభ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతి




**చండూరు, అక్టోబర్ 27 (జనంసాక్షి)**
స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, చండూరు డివిజన్ ఆర్డీవో శ్రీదేవీ కి వినతి పత్రం సమర్పించిన చండూరు మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి. చండూరు మున్సిపాలిటీ పరిధి 3వ వార్డు లకినేనిగూడెంలో స్మశాన వాటిక స్థలం గురించి జిల్లా కలెక్టర్ కు మెమోరాండం సమర్పించడం జరిగిందని కౌన్సిలర్ సామ సుజాత-యాదవ రెడ్డి తెలిపారు. గ్రామంలో చనిపోయిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా నిర్వహించడానికి సరైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, స్థలం లేకపోవడం వల్ల విధి లేని పరిస్థితుల్లో సొంత పొలాలో, రోడ్డు ప్రక్కన అంత్యక్రియలు జరపాలసి వస్తుందని, కావున మాకు సరైన ప్రభుత్వ స్థలాన్ని స్మశాన వాటిక కొరకు కేటాయించి, స్మశాన వాటిక నిర్మాణం చేయాలని వినతిపత్రంలో కోరినట్లుగా ఆయన తెలిపారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నేరేడుచర్ల అక్టోబర్ 27 (జనంసాక్షి):**
హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని సోమవారం గ్రామ సర్పంచ్,నేరేడుచర్ల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు షేక్ రహీముద్దీన్ అన్నారు.సోమారం గ్రామం నుంచి తక్కెళ్లపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4.80 కోట్లు,సోమవారం నుంచి ఉట్లపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.70 కోట్లు మంజూరు చేయించడంపై గ్రామంలో హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు రైతులు,నాయకులు,మహిళలు,కూలీల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,మండల పార్టీ అధ్యక్షుడు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్‌రెడ్డికి గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ రహదారుల నిర్మాణంతో రాకపోకలు మెరుగుపడి రైతులు,గ్రామ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# నీర్నెములలో ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన




**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
రామన్నపేట మండలం నీర్నెముల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్ నినో ప్రభావం వలన ఏర్పడే నష్టాలపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాబోయే ఎనిమిది నెలల్లో ఎల్ నినో కారణంగా ఎదురయ్యే కరువు, నీటి కొరత, పంట నష్టాలు, విద్యుత్ కొరతపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కోవడానికి గ్రామస్తులంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నీటి పొదుపు, కరెంటు పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.

**సభలో చర్చించిన ప్రధాన అంశాలు:**
మునగాకు సాగు – ప్రత్యామ్నాయ మార్గం: నీటి ఎద్దడిని తట్టుకునే పంటగా మునగ సాగును ప్రోత్సహించాలని ఏవో ఎజాజ్ అలీ ఖాన్ సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ పోషక విలువలు, ఆదాయం ఇచ్చే మునగను ప్రతి రైతు సాగు చేయాలని కోరారు. ఇంకుడు గుంతలు ప్రధానం:వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంట్లో, పొలంలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా తవ్వుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆశిష్ రాఘవ, ఏపీవో వెంకన్న వివరించారు. భూగర్భ జలాలు పెరగడానికి ఇదే కీలకమన్నారు. నీటి పొదుపు – నేటి పొదుపు రేపటి భవిష్యత్తు: తాగునీటిని వృథా చేయవద్దని, పంటలకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి పద్ధతులు పాటించాలని వృద్ధులు చిన్నారులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని హెచ్ఈఓ గోపాల్ సూచించారు. కరెంటు పొదుపు ప్రధానం: అనవసరపు విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని, పగటిపూట మోటార్లు వాడకుండా రైతులు సహకరించాలని ఎలక్ట్రిసిటీ ఏఈ కోటేశ్వరరావు, లైన్మెన్ నవీన్ కోరారు. ఎండ తీవ్రత వలన మనుషులు, పశువులకు కలిగే నష్టాలు, వడదెబ్బ నివారణ మార్గాలను వెటర్నరీ అసిస్టెంట్ రఘు, హెచ్ఎం రవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండి రఫీ, డిప్యూటీ తాసిల్దార్ శైలజ, ఏపీఓ వెంకన్న, జీపీఓ లక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ మిరియాల లక్ష్మి, వార్డు మెంబర్లు ముత్యాల కిషన్, పెరుమాండ్ల నవీన్, బోయిని ఐలమ్మ, కట్ట సాత్విక, వీబీకే ముత్యాల రాణి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సౌజన్య, మాజీ ఉప సర్పంచ్ చల్ల సత్య ప్రకాష్, నాయకులు నోముల విష్ణు, బోయిని మల్లేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది ముత్యాల సాయిలు, చిన్నపాక రాంబాబు, నోముల శంకర్, నోముల యాదయ్య, చిప్పలపల్లి పద్మ, వీఆర్ఏ చల్ల ముత్యాలు, పాల సంఘం చైర్మన్ ఆవుల సైదమ్మ, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**హుజూర్‌నగర్ లో బైక్ ర్యాలీ - ఎస్ఐ చలికంటి నరేష్**

**హుజూర్‌నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ఇందిరా చౌక్ వరకు సాగిన ఈబైక్ ర్యాలీలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ అమరవీరుల సేవలు వెలకట్టలేనివని, వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలందించడమే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**హుజూర్‌నగర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో విద్యార్థులకు ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, లోన్ యాప్ వేధింపులు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా భద్రతపై వివరించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, లోన్ యాప్‌ల ఉచ్చులో పడవద్దని హెచ్చరించారు. మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా విద్యార్థులు, యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**




**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
ఎల్ నినో ప్రభావంతో రాబోయే వర్షాభావ, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ.30 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో భయాందోళనలు, గందరగోళం సృష్టించకుండా, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. రామన్నపేటలో స్థానిక సిపిఎం కార్యాలయంలో కల్లూరి నగేష్ అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ముందస్తు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులపై శాస్త్రీయ అంచనాలు రూపొందించి, మండలాల వారీగా కరువు పరిస్థితులను సమీక్షించి, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చించి అవసరమైన నిధులు సాధించడంతో పాటు, రాష్ట్ర బడ్జెట్ నుంచి కూడా ప్రత్యేక నిధులు కేటాయించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లోని చెరువులు, బోరుబావులు, ఇతర నీటి వనరులను ముందుగానే సమీక్షించాలని అన్నారు. రైతులు పంటలు వేయవద్దని సూచించడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికే పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో అదనపు పని దినాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పశువుల మేత, ప్రజలకు ఉపాధి కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కందుల హనుమతు,జంపాల అందాలు,మండల కమిటి సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్,గొరిగె సోములు, నాగటి ఉపేందర్,బావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు,బోడిగె రజిత,తొలుపునూరి శ్రీనివాస్, అవనగంటి నగేష్, శాఖ కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, పులి బిక్షం,శానగొండ వెంకటేశ్వర్లు,అవనగంటి రవీందర్,అవనగంటి స్వామి, పుట్టల ఉదయ్ కుమార్, జోగుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అర్నాబ్ తుఫాన్ హెచ్చరికలు..

**- భద్రాచలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..**

**- సమస్యలు ఉంటే 08743-232444 నంబర్‌కు ఫోన్ చేయాలి..**

**భద్రాచలం అక్టోబర్ 27 (జనంసాక్షి)**
అర్నాబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం అందించేందుకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించి వివరాలు తెలియజేయాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. ఇందుకోసం 08743-232444 ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ కోరారు.

## నిరుపేదల పెన్నిధి ఇ ఎల్ వి భాస్కర్‌పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

**సొంత ఆస్తిలో 50% సమాజానికే రాసిచ్చిన గొప్ప వ్యక్తిపై ఆరోపణలా పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్ నిప్పులు**



**చౌటుప్పల్ (జనంసాక్షి):**
మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా అభాగ్యులకు కొండంత అండగా నిలుస్తున్న ప్రముఖ సామాజిక వేత్త, ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇ ఎల్ వి భాస్కర్‌పై కొంతమంది స్వార్థపరులు కావాలనే నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని పుట్టపాక గ్రామ ఉపసర్పంచ్ బండమీది కిరణ్ హెచ్చరించారు. చౌటుప్పల్‌లోని ఫౌండేషన్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భాస్కర్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

**నిరుపేదల గుండెల్లో 'ఇ ఎల్ వి భాస్కర్'**
50% ఆస్తి త్యాగం: తాను కష్టపడి సంపాదించిన సంపదలో ఏకంగా 50 శాతాన్ని పౌండేషన్ ద్వారా పేదల సేవకే అంకితం చేస్తూ వీలునామా రాసిచ్చిన నిలువెత్తు మానవతావాది.
విద్యా దాత: ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరమవుతున్న నియోజకవర్గ నిరుపేద విద్యార్థులందరికీ ఆర్థిక బాసటగా నిలిచిన విద్యాప్రదాత.
ఇంటి పెద్ద కొడుకులా వైద్య సాయం: నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతుంటే స్వయంగా ముందుండి, ఉచిత వైద్య శిబిరాల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన సేవకుడు.

**లీడర్ల వైఫల్యంపై సమరశంఖం - ఫ్లోరోసిస్ విముక్తికై ఆందోళనలు**
మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ బారిన పడి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా.. జిల్లా స్థాయి పెద్ద నాయకులు ఉండి కూడా ఇప్పటివరకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని కిరణ్ మండిపడ్డారు."భాస్కర్ ఆధ్వర్యంలో త్వరలోనే నల్లగొండ జిల్లా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాం. శివన్న గూడెం రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయించి, మునుగోడును ఫ్లోరోసిస్ మహమ్మారి నుండి విముక్తి చేసే వరకు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ గుజ్జ ఉపసర్పంచ్ ఎలిజాల శ్రీను, ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పట్నం బాలకృష్ణ, ఓర్సు విజయ్, గండి సునీల్, పందుల రవితేజ, రాసమల్ల ముత్యాలు, కంచర్ల ప్రేమ్ దాస్, సికిమెట్ల హేమేందర్, వీరస్వామి, ప్రశాంత్, మురళి, వంశీ, నరసింహ తదితర ముఖ్య నేతలందరూ పాల్గొని అసత్య ప్రచారాలను తిప్పికొట్టారు.